www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
సోమవారం
సెప్టెంబర్-21-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 255
పేజీలు : 5

# 180 ఎకరాల భూముల జోన్ మార్పిడిపై విచారణకు డిమాండ్

- సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నేత కొల్కూరి నర్సింహారెడ్డి లేఖ
- 2015-2018 మధ్య పలు గ్రామాల్లో జోన్ మార్పిడి జరిగినట్లు వెల్లడి
- జీవోల ఆధారంగా మార్పిడి.. సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్

5






# హాస్టళ్లలో భద్రత డొల్ల!

## నర్సాపూర్‌లో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ హాస్టళ్లు

- ఇరుకు గదుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులు
- ఫైర్ సేఫ్టీ, అత్యవసర ద్వారాలు లేక ప్రాణాలకు ముప్పు
- వైన్ షాపులు, రద్దీ రోడ్ల పక్కనే హాస్టళ్ల నిర్వహణ
- బాలికల హాస్టళ్లలో కొరవడిన మహిళా సెక్యూరిటీ, రక్షణ
- అడ్వాన్సులు నొక్కి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసిన నిర్వాహకులు
- పర్యవేక్షణ లోపంతో గతంలో బలవన్మరణాల ఘటనలు
- సీసీ కెమెరాలు, రాత్రి వేళల్లో సమయపాలన పాటించని వైనం
- నాణ్యత లేని భోజనం.. ఫుడ్ సేఫ్టీ తనిఖీలు శూన్యం

4



(ఎం.గణేష్ కుమార్)
(నర్సాపూర్-సిరి న్యూస్):

నర్సాపూర్ పట్టణంలో ప్రైవేట్ విద్యార్థి హాస్టళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఎలాంటి అధికారిక మున్సిపల్ అనుమతులు, ట్రేడ్ లైసెన్సులు, అగ్నిమాపక శాఖ నిరభ్యంతర పత్రాలు లేకుండానే యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. పట్టణంలో ఎస్వీఆర్ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్, స్టూడెంట్ అడ్డా బాయ్స్ హాస్టల్, వైఎన్‌కేఆర్ గర్ల్స్ హాస్టల్, లగ్జరీ లేడీస్ హాస్టల్, జి కబ్ బాయ్స్ హాస్టల్, ఓం శ్రీ బాయ్స్ హాస్టల్ తదితర పేర్లతో పాటు, అసలు పేర్లే లేని బోర్డుల్లేని హాస్టళ్లు కూడా దర్జాగా నడుస్తున్నాయి. లాభాపేక్షే ధ్యేయంగా నడుస్తున్న ఈ హాస్టళ్లపై మున్సిపల్, పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు దారితీస్తోంది.



# 'సిరి' హెచ్చరించినా.. పట్టించుకోని అధికారులు

## చివరకు ఇసుక లారీ కింద ప్రాణం బలి !

- సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీల వరుసలు.. ప్రమాదాల నడుమ ప్రయాణం
- రోడ్డంతా ఇసుక.. అదుపు తప్పుతున్న ద్విచక్ర వాహనాలు
- హైవే ఎక్కలేము.. సర్వీస్ రోడ్డుపై వెళ్లలేము !
- మహిళలు సైతం సర్వీస్ రోడ్డుపై ప్రయాణించేందుకు భయపడుతున్న వైనం
- లారీల వద్దే గుంపులు.. అక్కడే అడ్డా.. అక్కడే తినుడు, తాగుడు
- ఇకనైనా అధికారులు మేల్కొంటారా?.. మరో ప్రాణం పోయే వరకు వేచి చూస్తారా?




2

# శాపంగా మారిన 30 ఏళ్ళ కల!?

## మంచిర్యాలకు స్టేడియం గ్రహణం

- 1995లో శంకుస్థాపన.. 10 పిల్లర్లతోనే ఆగిన నిర్మాణం
- 9 ఎకరాలు గుర్తించినా..మంత్రి మాటతో మట్టిపాలు
- రూ.2.60 కోట్లు మంజూరైనా.. కోర్టు స్టేతో బ్రేక్
- క్రీడాకారులకు న్యాయం జరుగుతుందా?
- ఎదురుచూస్తున్న మంచిర్యాల జిల్లా




ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి బలైన యువత భవిష్యత్తు

3

(లింగంపల్లి మహేశ్)
మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరిన్యూస్)

అభివృద్ధిలో దూసుకుపోతున్న మంచిర్యాల నగరానికి ఒక్క స్టేడియం లేకపోవడం ఏమిటి.? ఇదేం విడ్డూరం.? జాతీయ, అంతర్జాతీయ స్థాయి పతకాలు తెచ్చే సత్తా ఉన్న క్రీడాకారులున్నా.. ఆదేందుకు ఒక్క గ్రౌండ్ లేని దుస్థితి దాపురించింది. మూడు తరాల క్రీడాకారుల కలలు కళ్లెదుటే కరిగిపోయాయి. ఇప్పటికీ నెరవేరని ఈ కల వెనుక దాగిన నిర్లక్ష్యం, రాజకీయ చిత్తశుద్ధి లేమి యువతను నిరాశలో ముంచెత్తుతోంది...





# 'సిరి' హెచ్చరించినా.. పట్టించుకోని అధికారులు

## చివరకు ఇసుక లారీ కింద ప్రాణం బలి !

(శ్రీనివాస్ రెడ్డి)

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ముందే అప్రమత్తమై చర్యలు తీసుకోవడం ముఖ్యం. సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీల రాకపోకలు, రహదారిపై పేరుకుపోయిన ఇసుక, అస్తవ్యస్తంగా నిలిచే వాహనాలతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితులపై గతంలోనే 'సిరి' వరుస కథనాలతో అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. తాజాగా ఇసుక లారీ ఢీకొని ఓ వాకర్ మృతి చెందడంతో సర్వీస్ రోడ్డు భద్రతపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది.

- సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీల వరుసలు.. ప్రమాదాల నడుమ ప్రయాణం
- -రోడ్డంతా ఇసుక.. అదుపు తప్పుతున్న ద్విచక్ర వాహనాలు
- -హైవే ఎక్కలేము.. సర్వీస్ రోడ్డుపై వెళ్లలేము!
- -మహిళలు సైతం సర్వీస్ రోడ్డుపై ప్రయాణించేందుకు భయపడుతున్న వైనం
- -లారీల వద్దే గుంపులు.. అక్కడే అడ్డా.. అక్కడే తినుడు, తాగుడు
- -ఇకనైనా అధికారులు మేల్కొంటారా?.. మరో ప్రాణం పోయే వరకు వేచి చూస్తారా?



మయూరి నగర్‌కు చెందిన బిక్కుమల్లా సత్యనారాయణ (61) ఆదివారం ఉదయం వాకింగ్‌కు వెళ్లి తిరిగి రాలేదు. అశోక్‌నగర్‌లోని డీఎస్ గ్రాండ్ హోటల్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ఆయన కుమారుడు రాకేష్ మృతదేహాన్ని పరిశీలించి, అది తన తండ్రిదేనని గుర్తించాడు. ఎన్ఎస్-65 సర్వీస్ రోడ్డుపై లారీ (TS-07UM-5657) రివర్స్ చేస్తుండగా సత్యనారాయణను ఢీకొట్టినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదులో పేర్కొన్నారు. డ్రైవర్ భీమనాయుడిపై ఆర్.సి.పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీలను వరుసగా నిలిపివేయడం, రోడ్డుపై ఇసుక పేరుకుపోవడం, ఇతర వాహనాల పార్కింగ్‌తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇసుకపై ద్విచక్ర వాహనాలు జారిపడి అదుపుతప్పే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైవేపైకి వెళ్లలేని పరిస్థితి.. సర్వీస్ రోడ్డుపై సురక్షితంగా ప్రయాణించలేని దుస్థితి నెలకొందని అంటున్నారు. దీంతో మహిళలు సైతం ఈ మార్గంలో వెళ్లేందుకు భయపడుతున్నారని చెబుతున్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన సర్వీస్ రోడ్లు ఇసుక లారీల పార్కింగ్ ప్రదేశాలుగా మారుతున్నాయా? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. లారీలతో పాటు కంపెనీ బస్సులు, షోరూమ్ కార్లు, ద్విచక్ర వాహనాలను కూడా సర్వీస్ రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రివేళల్లో కొందరు అక్కడ మద్యం సేవిస్తున్నట్లు గమనిస్తున్నామని అంటున్నారు.

### 'సిరి' కథనాల తర్వాతా మారని పరిస్థితి

ఇసుక లారీల రాకపోకలు, రహదారిపై పేరుకుపోయిన ఇసుక, వాహనాల నిలుపుదలపై 'సిరి' గతంలోనే వరుస కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. అయినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని స్థానికులు చెబుతున్నారు. తాజా ప్రమాదంతో సర్వీస్ రోడ్డుపై భద్రతా చర్యలపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### మహిళలు అటువైపు వెళ్లేందుకు భయపడుతున్నారు: మల్లారెడ్డి

సర్వీస్ రోడ్డుపై ఇసుక లారీలు, ఇతర వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో మహిళలు అటువైపు వెళ్లేందుకు భయపడుతున్నారని రామచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు వెన్నవరం మల్లారెడ్డి తెలిపారు. రోడ్డుపై ఇసుక పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనాలు జారిపడే ప్రమాదం ఉందన్నారు. అధికారులు పరిస్థితిని పరిశీలించి సర్వీస్ రోడ్డును క్లియర్ చేసి ప్రజలకు సురక్షితంగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. లారీల నియంత్రణ, రహదారిపై పేరుకుపోయిన ఇసుక తొలగింపు, వాహనాల నిలుపుదలపై కట్టడి వంటి చర్యలు ఎప్పుడు చేపడతారన్నదే ప్రజల ప్రశ్న. ఇకనైనా అధికారులు మేల్కొంటారా? మరో ప్రాణం పోయే వరకు వేచి చూస్తారా?
















# శాపంగా మారిన 30 ఏళ్ళ కల!?

## మంచిర్యాలకు స్టేడియం గ్రహణం

- 1995లో శంకుస్థాపన.. 10 పిల్లర్లతోనే ఆగిన నిర్మాణం
- 9 ఎకరాలు గుర్తించినా..మంత్రి మాటతో మట్టిపాలు
- రూ.2.60 కోట్లు మంజూరైనా.. కోర్టు స్టేతో బ్రేక్
- క్రీడాకారులకు న్యాయం జరుగుతుందా?
- ఎదురుచూస్తున్న మంచిర్యాల జిల్లా

ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి బలైన యువత భవిష్యత్తు

(లింగంపల్లి మహేశ్)

మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 20 (సిరిన్యూస్)

**అభివృద్ధిలో దూసుకుపోతున్న మంచిర్యాల నగరానికి ఒక్క స్టేడియం లేకపోవడం ఏమిటి.? ఇదేం విడ్డూరం.? జాతీయ, అంతర్జాతీయ స్థాయి పతకాలు తెచ్చే సత్తా ఉన్న క్రీడాకారులున్నా.. ఆడేందుకు ఒక్క గ్రౌండ్ లేని దుస్థితి దాపురించింది. మూడు తరాల క్రీడాకారుల కలలు కళ్లెదుటే కరిగిపోయాయి. ఇప్పటికీ నెరవేరని ఈ కల వెనుక దాగిన నిర్లక్ష్యం, రాజకీయ చిత్తశుద్ధి లేమి యువతను నిరాశలో ముంచెత్తుతోంది...**

### మంత్రి మాటతో మట్టికొట్టుకుపోయిన ప్రతిపాదన

కాలం గడిచేకొద్దీ మరోసారి ఆశలు చిగురించాయి. అప్పటి ఆదిలాబాద్ కలెక్టర్ వికాస్ రాజ్ నేతృత్వంలో ప్రభుత్వ బృందం రంగంలోకి దిగింది. సీనియర్ జర్నలిస్ట్ పార్థసారథి, ఒలింపిక్ సంఘం కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, వాలీబాల్ కార్యదర్శి మైలవరం శ్రీనివాస్, జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు రావుల రాంమోహన్ వంటి ప్రముఖులు కలిసి రాంచెరువు సమీపంలో సుమారు 9 ఎకరాల ప్రభుత్వ భూమిని స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలంగా గుర్తించారు. ఈ స్థలంలో క్రీడా వసతి గృహం, క్రీడాకారుల వసతి, భోజనశాల నిర్మాణానికి సుమారు రూ.99 లక్షలతో ప్రభుత్వానికి పూర్తిస్థాయి ప్రతిపాదనలు కూడా పంపించారు. అంతా సవ్యంగా సాగుతుందనుకున్న తరుణంలో అప్పటి క్రీడల మంత్రి ఎం.సత్యనారాయణరావు స్థానిక ఎమ్మెల్యే అంగీకరిస్తేనే నిర్మాణం చేపడతాం అని చెప్పడంతో ఈ ప్రతిపాదన అటకెక్కింది. ఫలితంగా మంచిర్యాలకు రావాల్సిన క్రీడా వసతి గృహం ఆదిలాబాద్‌కు తరలిపోయింది. ఒక్క మాటతో మంచిర్యాల యువత హక్కు మరో జిల్లాకు దక్కడం క్రీడాకారుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది..

### రూ.2.60 కోట్లు మంజూరైనా.. కోర్టు స్టేతో మళ్లీ బ్రేక్

సంవత్సరాలు గడిచినా మంచిర్యాల క్రీడాకారుల నిరీక్షణ ఆగలేదు. 2019లో అప్పటి జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి చొరవతో జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో మినీ స్టేడియం నిర్మాణానికి ఏకంగా రూ.2.60 కోట్లు మంజూరయ్యాయి. 200 మీటర్ల పరుగు పందెం ట్రాక్, ఇండోర్ స్టేడియం, వాలీబాల్ కోర్టు, బాక్సింగ్ వేదిక వంటి సదుపాయాలతో సమగ్ర ప్రణాళిక సిద్ధమైంది. క్రీడాకారుల్లో ఆశలు మళ్లీ చిగురించాయి. కానీ విధి మరోలా తలచింది. ఇండోర్ స్టేడియం నిర్మాణం ప్రారంభమైన సమయంలోనే జిల్లా పరిషత్ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఈ మైదానం పాఠశాలకే చెందాలి అంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో మరోసారి మంచిర్యాల స్టేడియం కలకు గట్టి బ్రేక్ పడింది. నిధులున్నా, ప్రణాళిక సిద్ధమైనా చేతికందే క్షణంలో చేజారిపోయిన ఈ అవకాశం క్రీడాకారులను తీవ్ర నిరాశకు గురిచేసింది..

### 1995 నుంచి మొదలైన మోసం..

మంచిర్యాల క్రీడాకారుల కల నేటిది కాదు..మూడు దశాబ్దాల నాటిది. 1995లోనే దివంగత ఎమ్మెల్యే గోనె హనుమంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక భూమిలో స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ రోజుల్లో ఇది మంచిర్యాల క్రీడాకారులకు కొత్త ఆశలు రేకెత్తించింది. నిర్మాణ పనులు మొదలై 10 పిల్లర్లు కూడా వేశారు. కానీ అనివార్య కారణాలతో ఆ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. అంతటితో ఆగలేదు.. స్టేడియం కోసం అప్పట్లో మంజూరైన రూ.5 లక్షల నిధులు కూడా వినియోగం కాలేదని, ఆ తర్వాత డాక్టర్ వేణుగోపాల చారి ఆ నిధులను నిర్మల్ మినీ స్టేడియం నిర్మాణానికి తరలించినట్లు సీనియర్ క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల కోసం మంజూరైన నిధులు మరో ప్రాంతానికి తరలిపోవడం స్థానిక క్రీడాకారులకు తీరని అన్యాయంగా మిగిలింది.

### యువతకు క్రీడా వేదిక.. మంచిర్యాలకు కొత్త గుర్తింపు

మంచిర్యాలలో పూర్తిస్థాయి స్టేడియం నిర్మాణం జరిగితే స్థానిక యువతకు క్రీడల్లో శిక్షణ పొందేందుకు విస్తృత అవకాశాలు లభిస్తాయి. వివిధ క్రీడల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు ఇది కీలక వేదికగా మారనుంది. యువతను చెడు మార్గాలకు దూరంగా ఉంచడంతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు స్టేడియం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని క్రీడాభిమానులు చెబుతున్నారు. 2036 ఒలింపిక్స్ నిర్వహణకు భారత్ బిడ్ వేసిన నేపథ్యంలో భవిష్యత్ తరాల క్రీడాకారులకు ఇప్పటి నుంచే మెరుగైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..



### సందేహాలకు జవాబు దొరుకుతుందా ?

మూడు దశాబ్దాలుగా మొగ్గలోనే వాడిపోతున్న మంచిర్యాల క్రీడా కల ఈసారైనా నెరవేరుతుందా.? సాయికుంటలో నిర్మించనున్న ఈ స్టేడియం మంచిర్యాల క్రీడాకారులకు నిజంగా స్వాగతం పలుకుతుందా.? యువతలో నిండుకుంటున్న ఆశలకు ఈ వేదిక ఊపిరి పోస్తుందా.? లేక గతంలో మాదిరిగానే మరో మంత్రి మాటతో, మరో కోర్టు కేసుతో, మరో నిధుల మళ్లింపుతో ఈ కల కూడా అర్ధాంతరంగా ఆగిపోతుందా.? రూ.30 కోట్ల ప్రతిపాదన కాగితాల్లోనే ఉండిపోతుందా.!. లేక నిజంగా మంచిర్యాల నేలపై సాకారమవుతుందా.? మూడు తరాలుగా నిరీక్షిస్తున్న మంచిర్యాల జిల్లా క్రీడాకారులకు, మంచిర్యాల జిల్లా స్టేడియంకి..ఎట్టకేలకు న్యాయం జరుగుతుందా.? సమాధానం కోసం మంచిర్యాల ప్రజలు, యువత, క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### ఇప్పుడు సాయికుంటపైనే చివరి ఆశ

మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు ఇప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చొరవతో పరిష్కారం లభిస్తుందన్న ఆశలు క్రీడాకారుల్లో మళ్లీ చిగురిస్తున్నాయి. కలెక్టరేట్ వెనుక ఉన్న సాయికుంట ప్రాంతంలో సుమారు 10.5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలంగా గుర్తించినట్లు సమాచారం. ఈ స్థలంలో సమగ్ర స్టేడియం నిర్మాణానికి సుమారు రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మూడు దశాబ్దాల నిరీక్షణ, మూడు సార్లు చేజారిన అవకాశాల తర్వాత ఇప్పుడు ఈ ప్రతిపాదన అయినా కార్యరూపం దాలుస్తుందా అన్నది మంచిర్యాల ప్రజల మదిలో మెదులుతున్న ఆసక్తికరమైన ప్రశ్న.

# హాస్టళ్లలో భద్రత డొల్ల!

## నర్సాపూర్‌లో పుట్టగొడుగుల్లా ప్రైవేట్ హాస్టళ్లు




- ఇరుకు గదుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులు
- ఫైర్ సేఫ్టీ, అత్యవసర ద్వారాలు లేక ప్రాణాలకు ముప్పు
- వైన్ షాపులు, రద్దీ రోడ్ల పక్కనే హాస్టళ్ల నిర్వహణ
- బాలికల హాస్టళ్లలో కొరవడిన మహిళా సెక్యూరిటీ, రక్షణ
- అడ్వాన్సులు నొక్కి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసిన నిర్వాహకులు
- పర్యవేక్షణ లోపంతో గతంలో బలవన్మరణాల ఘటనలు
- సీసీ కెమెరాలు, రాత్రి వేళల్లో సమయపాలన పాటించని వైనం
- నాణ్యత లేని భోజనం.. ఫుడ్ సేఫ్టీ తనిఖీలు శూన్యం



(ఎం.గణేష్ కుమార్)
(నర్సాపూర్-సిరి న్యూస్):

**నర్సాపూర్ పట్టణంలో ప్రైవేట్ విద్యార్థి హాస్టళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఎలాంటి అధికారిక మున్సిపల్ అనుమతులు, ట్రేడ్ లైసెన్సులు, అగ్నిమాపక శాఖ నిరభ్యంతర పత్రాలు లేకుండానే యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. పట్టణంలో ఎస్వీఆర్ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్, స్టూడెంట్ అడ్డా బాయ్స్ హాస్టల్, వైఎన్‌కేఆర్ గర్ల్స్ హాస్టల్, లగ్జరీ లేడీస్ హాస్టల్, జి కబ్ బాయ్స్ హాస్టల్, ఓం శ్రీ బాయ్స్ హాస్టల్ తదితర పేర్లతో పాటు, అసలు పేర్లే లేని బోర్డుల్లేని హాస్టళ్లు కూడా దర్జాగా నడుస్తున్నాయి. లాభాపేక్షే ధ్యేయంగా నడుస్తున్న ఈ హాస్టళ్లపై మున్సిపల్, పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు దారితీస్తోంది.**




### అత్యవసర ద్వారాలు లేని భవనాలు

విద్యార్థుల నుంచి నెలకు వేలాది రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటున్న నిర్వాహకులు.. కనీస మౌలిక వసతులను కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ఒక్కరు లేదా ఇద్దరు ఉండాల్సిన చిన్న గదుల్లో నలుగురైదుగురు విద్యార్థులను గొర్రెల మందలా కుక్కుతున్నారు. వైన్ షాపులు, రద్దీగా ఉండే షాపింగ్ కాంప్లెక్స్‌ల పక్కనే హాస్టళ్లను ఏర్పాటు చేయడం విద్యార్థుల భద్రతను ప్రశ్నార్థకం చేస్తోంది. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే బయటకు పరుగులు తీసేందుకు అత్యవసర ద్వారాలు లేవు. కనీస ఫైర్ ఎక్స్‌టింగిషర్లు కూడా పనిచేసే స్థితిలో లేవు.

### గర్ల్స్ హాస్టళ్లలో రక్షణ కరువు ?

బాలికల హాస్టళ్లలో భద్రత అత్యంత ఆందోళనకరంగా మారింది. నిబంధనల ప్రకారం మహిళా సెక్యూరిటీ గార్డులు ఉండాలి, కానీ చాలా హాస్టళ్లలో కనీసం డే వాచ్‌మెన్ కానీ, నైట్ వాచ్‌మెన్ కానీ లేకపోవడం గమనార్హం. కాంపౌండ్ వాల్స్ కూడా లేని సాధారణ నివాస గృహాలను అద్దెకు తీసుకుని హాస్టళ్లుగా మార్చేస్తున్నారు. ప్రవేశ ద్వారాలు, కామన్ ఏరియాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల బయటి వ్యక్తులు ఎవరు వస్తున్నారో, ఎవరు పోతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. రాత్రి 10 గంటల తర్వాత గేట్లు వేసే సమయపాలన లేకపోవడంతో పాటు విద్యార్థుల కదలికలపై ఎలాంటి రిజిస్టర్లు నిర్వహించడం లేదు.




### అడ్వాన్సులు నొక్కి ఉడాయింపు.. రోడ్డున పడ 120 మంది..

హాస్టళ్లలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన తీవ్ర ఉదంతాలున్నాయి. ఇటీవల నర్సాపూర్‌లో ఓ మహిళా నిర్వాహకురాలు విద్యార్థుల వద్ద భారీగా అడ్వాన్సులు వసూలు చేసి, ఇంటి యజమానులకు నెలల తరబడి అద్దెలు ఎగ్గొట్టి రాత్రికి రాత్రే ఉడాయించింది. దీంతో యజమానులు ఇళ్లను ఖాళీ చేయించడంతో దాదాపు 120 మంది విద్యార్థులు అర్ధరాత్రి రోడ్డున పడ్డారు. ఇలాంటి ఆర్థిక మోసాలు, భద్రతా లోపాలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక యంత్రాంగంపై ఉంది.

### ఫుడ్ సేఫ్టీ తనిఖీలు చేపట్టాలి..

హాస్టళ్లలో నాణ్యతలేని భోజనం పెడుతుండటంతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు. తాగునీటి సమస్యతో పాటు కోతుల బెడద తీవ్రంగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్, స్థానిక పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా పట్టణంలోని అన్ని ప్రైవేట్ హాస్టళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ పర్మిషన్ లేని, ఫైర్ సేఫ్టీ పాటించని, లోకల్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోని అక్రమ హాస్టళ్లను తక్షణమే సీజ్ చేసి, నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.







- భక్తిశ్రద్ధలతో వినాయకుడికి ప్రత్యేక పూజలు.
- ప్రతిరోజు అన్నప్రసాద వితరణ
- గణనాథునికి మహిళల నీరాజనాలు.. కుంకుమ పూజలు.
- 26 న గణేశుని నిమజ్జనం
- భారీ బందోబస్తు ఏర్పాటు
- మండలంలో 165 గణేష్ మండపాలు
- మున్సిపాలిటీ పరిధిలో 62
- నిబంధనలకు లోబడి నిమజ్జనం చేసుకోవాలి :ఎస్సై బాలరాజు




# ఘనంగా వినాయక నవరాత్రుల ఉత్సవాలు

**రామాయంపేట, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలో ప్రతిరోజు వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో 62 గణేష్ మండపాలు, ఉండగా మండలంలోని అన్ని గ్రామాలలో కలిపి 165 గణేష్ మండపాలను ఏర్పాటు చేశారు. ఈ మండపాల వద్ద ప్రతిరోజు ఉదయం పూట, సాయంత్రం పూట గణేష్ నవరాత్రి పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాత్రిపూట వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటున్నాయి. అలాగే ప్రతిరోజు ఏదో ఒక చోట అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వినాయక ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణేశుని నవరాత్రుల సందర్భంగా వివిధ అపార్ట్‌మెంట్ ల వద్ద, ఇతర కూడళ్ల వద్ద పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలో అన్ని గ్రామాల్లో కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నట్లు సమాచారం అందుతుంది. గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తి గీతాలు, కీర్తనలు, భజనల మధ్య పూజా కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రత్యేక పూజల్లో భాగంగా మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని సామూహిక పూజలు, కుంకుమార్చనలు చేపడుతుండగా,మహిళలు ఆలపించిన భక్తి కీర్తనలు, భజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు, మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటుంది వినాయకుడి సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నారు.ఈ సందర్భంగా రామాయంపేట పట్టణంలో ఉన్న విష్ణు రెసిడెన్సి అధ్యక్షులు పాతూరి రమేష్ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం విష్ణు రెసిడెన్సి అపార్ట్‌మెంట్‌లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు,కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలు కేవలం పూజలకే పరిమితం కాకుండా అపార్ట్‌మెంట్ వాసుల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని పెంపొందించడమే ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అపార్ట్‌మెంట్ వాసులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయం, (సీతయ్య గుడి) నగరేశ్వర దేవాలయం, మల్లన్న గుడి, శాంతమ్మ గుడి, దుర్గమ్మ గుడి వద్ద,పాండ చెరువు కట్ట, ఇతర దేవాలయాలతో పాటు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి.



### 26వ తేదీన నిమజ్జనం: ఎస్సై బాలరాజు

రామాయంపేట పట్టణంతో పాటు, మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 26వ తేదీ సాయంత్రం గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ప్రారంభమై 27వ తేదీ ఉదయం తో నవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని రామాయరిపై ఎస్ఐ బాలరాజు తెలిపారు. నిమజ్జోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు నిబంధనలకు లోబడి ఉండాలని కోరారు. డిజేలకు అనుమతి లేదని, ప్రతి ఒక్కరు సౌండ్ పొల్యూషన్ ను పాటించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# 180 ఎకరాల భూముల జోన్ మార్పిడిపై విచారణకు డిమాండ్

- సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నేత కొల్కూరి నర్సింహారెడ్డి లేఖ
- 2015–2018 మధ్య పలు గ్రామాల్లో జోన్ మార్పిడి జరిగినట్లు వెల్లడి
- జీవోల ఆధారంగా మార్పిడి.. సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్

**పటాన్‌చేరు, సెప్టెంబర్ 20 (సిరి న్యూస్):** పటాన్‌చెరు మండల పరిధిలో గతంలో జరిగిన భూముల జోన్ మార్పిడిపై విచారణ డిమాండ్ తెరపైకి వచ్చింది. ప్రభుత్వ జీవోల ద్వారా వివిధ గ్రామాల్లో పెద్ద మొత్తంలో భూముల జోన్ మార్పిడి జరిగిందని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు. 2015-2018 మధ్యకాలంలో పటాన్‌చెరు మండల పరిధిలో సుమారు 180 ఎకరాల భూములను ప్రభుత్వ జీవోల ద్వారా ఒక జోన్ నుంచి మరో జోన్‌కు మార్చడంపై విచారణ జరిపించాలని సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ, పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్కూరి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం లేఖ రాసినట్లు తెలిపారు. పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి హరీష్‌రావు తన పదవిని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ జీవోల ద్వారా భూముల జోన్ మార్పిడికి అవకాశం కల్పించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో అక్రమాలు, అవినీతి జరిగి ఉండొచ్చన్న అనుమానాలు ఉన్నందున పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. లక్డారం, చిట్కుల్, ఇస్నాపూర్, నందిగామ, కర్ధనూర్, పాశమైలారం గ్రామాల్లో భూముల జోన్ మార్పిడికి



సంబంధించి పలు జీవోలు జారీ అయ్యాయని తెలిపారు. జీఓ ఎంఎస్ నంబర్ 9 ద్వారా లక్డారంలో 30 ఎకరాలు, 117 ద్వారా చిట్కుల్‌లో 15 ఎకరాలు, 16 ద్వారా ఇస్నాపూర్‌లో 2 ఎకరాలు, 127 ద్వారా నందిగామలో 30 ఎకరాలు, 78 ద్వారా కర్ధనూర్‌లో 15 ఎకరాలు, 184 ద్వారా నందిగామలో 83 ఎకరాలు, 161 ద్వారా ఇస్నాపూర్‌లో 6 ఎకరాలు, 197 ద్వారా పాశమైలారంలో 2 ఎకరాల భూములకు జోన్ మార్పిడి జరిగినట్లు పేర్కొన్నారు. భూములను ఏ ప్రాతిపదికన జోన్ మార్చారు, ఇందుకు సిఫారసు చేసిన అప్పటి పాలకులు, అధికారుల పాత్ర ఏమిటనే అంశాలపై విచారణ జరపాలని నర్సింహారెడ్డి కోరారు. ఈ మార్పిడి వల్ల జలవనరులకు, ప్రభుత్వ ఆస్తులకు, ఖజానాకు ఏమైనా నష్టం వాటిల్లిందా అనే విషయాన్ని కూడా పరిశీలించాలని అన్నారు. అక్రమ పద్ధతిలో ఎవరైనా లబ్ధి పొందినట్లు తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే సెప్టెంబర్ 15న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సమావేశంలో మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యువరాజ్ మోరే, సాయిలు, అక్షిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.